

గంగాధర: గట్టుభూత్కూర్‌లో ప్రచారం చేస్తున్న సర్పంచ్ విజేందర్‌రెడ్డి



గంగాధర: కోట్లనర్సింహులపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం



గంగాధర: హిమ్మత్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మహిళ నాయకులు

- ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించిన నాయకులు, కార్యకర్తలు

చొప్పదండి, నవంబర్ 23: చొప్పదండి పట్టణంతో పాటు మండలంలోని మంగళపల్లి, రేవెళ్లి, కొలిమికుంట గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి సుంకె రవిశంకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, వెల్మ నాగిరెడ్డి, కొత్తూరి లింగమ్మ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు బందారపు అజయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగు స్వామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ చీకట్ల రాజేశ్వరి-లచ్చయ్య నాయకులు గాండ్ల లక్ష్మణ్, కొత్తూరి రాజేందర్, ఏనుగు మల్లారెడ్డి, సుధాకర్ రెడ్డి, జగన్‌రెడ్డి పాల్గొన్నారు.


గంగాధర, నవంబర్ 23: మండలంలోని మధురానగర్, తాడిజెర్రి, వెంకటాయపల్లి, లక్ష్మీదేవిపల్లి, సర్వారెడ్డిపల్లి, హిమ్మత్‌నగర్, గోపాల్‌రావుపల్లి, మల్లాపూర్, కోట్లనర్సింహులపల్లి, ర్యాలపల్లి, ఉప్పరమల్యాల, వెంకంపల్లి, కొండన్నపల్లి, కాచిరెడ్డిపల్లి, గట్టుభూత్కూర్, హిమ్మత్‌నగర్, కురిక్యాల, గర్శకుర్తి, కాసారం, నాగిరెడ్డిపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించి, ఓటు అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటు వేసి సుంకె రవిశంకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, సర్పంచులు వేముల లావణ్య-అంజి, రామిడి కనకమ్మ, తాళ్ల విజయలక్ష్మి-రవి, చిలుముల మంజుల -రమేశ్, రాసూరి మల్లేశం, బొల్లాడి మంజుల-శ్రీనివాస్‌రెడ్డి, ముక్కెర మల్లేశం, జోగు లక్ష్మీరాజం, కంకణాల విజేందర్‌రెడ్డి, వేముల దామోదర్, అలువాల నాగలక్ష్మి-తిరుపతి, పంజాల లక్ష్మి, ఎంపీటీసీలు అట్ల రాజిరెడ్డి, ముద్దం జమున నగేశ్, తడిగొప్పుల రజిత-రమేశ్, ఉపసర్పంచులు వేముల శ్రీధర్, వాసాల కవిత-గంగాధర్, నిమ్మనవేణి ప్రభాకర్, రేగుల తిరుపతి, నాయకులు రామిడి సురేందర్, బండారి శ్రీనివాస్, మామిడిపెల్లి అఖిల్, గంగాధర సంపత్, ఇరుగురాల రవి, గంగాధర మోహన్, తూము తిరుపతి, గంగాధర వేణు. గంగాధర శ్రీకాంత్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



గంగాధర: గోపాల్‌రావుపల్లిలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ మల్లేశం



చొప్పదండి: మంగళపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చొప్పదండి: పట్టణంలో ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీటీసీ చీకట్ల రాజేశ్వరి-లచ్చయ్య



చొప్పదండి: పట్టణంలోని ఒకటో వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# చట్ట ప్రకారమే పిల్లలను దత్తత తీసుకోవాలి



మాట్లాడుతున్న డీడబ్ల్యూవో సరస్వతి

కలెక్టరేట్, నవంబర్ 23: సంతానం లేని జంటలు పిల్లలను చట్ట ప్రకారమే దత్తత తీసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి ఎం సరస్వతి తెలిపారు. చిన్నారుల దత్తత కోసం దరఖాస్తు చేసుకున్న వారికి నగరంలోని శిశుగృహలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ, దత్తత కోసం దరఖాస్తు చేసుకున్న వారంతా ఓపికగా ఉండి, పిల్లలను చట్ట ప్రకారం పొందాలని సూచించారు. అనంతరం చిన్నారులను ప్రేమతో పెంచుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునే సందర్భంలో వయసు, ఆరోగ్యానికి సంబంధించిన పత్రాలు ఆన్‌లైన్ ద్వారా సంబంధిత అధికారులకు పంపాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రెండు నుంచి మూడేళ్ల వయసు గల పిల్లలు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ ధనలక్ష్మి, డీసీపీవో శాంత, బాలల పరిరక్షణ విభాగం పీవోఎన్ఐసీ తిరుపతి, ఎల్‌సీపీవో రాజు, శిశు గృహ మేనేజర్ తేజస్విని, సఖి లక్ష్మి, సామాజిక కార్యకర్తలు రమేశ్, రాజేశ్, బాలసదనం సూపరింటెండెంట్ సంతోషి, కీర్తి, స్వప్న, రమ, చైల్డ్ హెల్ప్‌లైన్ బృందం ప్రతినిధులు సంపత్, పుష్పలత, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ సతీమణి మాధవి, ఎమ్మెల్యే సుంకె సతీమణి దీవెన

## బీఆర్ఎస్‌తోనే పేదల కుటుంబాల్లో వెలుగులు

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి
- నర్సింగాపూర్‌లో ఎమ్మెల్యే సతీమణి సుంకె దీవెనతో కలిసి ఇంటింటా ప్రచారం
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు భారీ మెజార్టీ అందించాలని పిలుపు

బోయినపల్లి, నవంబర్ 23: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పేదల కుటుంబాల్లో వెలుగులు నిండాయని, స్వరాష్ట్రంలో అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అందాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ సతీమణి డా మాధవి పేర్కొన్నారు. చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా గురువారం నర్సింగాపూర్‌లో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సతీమణి సుంకె దీవెనతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ సతీమణి డా మాధవి మాట్లాడుతూ, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రం ఇప్పుడు సుభిక్షంగా ఉన్నదని, మళ్లీ కాంగ్రెస్‌కు అప్పగిస్తే రాబంధుల చేతికి వెళ్లినట్లే అవుతుందని తెలిపారు. ప్రజలందరూ ఆలోచించి కారు గుర్తుకే ఓటేయాలని కోరారు. ఎమ్మెల్యే సతీమణి దీవెన మాట్లాడుతూ, స్థానికుడైన తన భర్త రవిశంకర్ పేదల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఉమాకొండయ్య, సర్పంచ్ జోగినపల్లి ప్రేమ్‌సాగర్‌రావు, మాజీ ఎంపీపీ భాగ్యలత, నాయకులు జోగినపల్లి అజిత్‌రావు, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## పథకాలను మెచ్చే బీఆర్ఎస్‌లో చేరికలు



బీజేవైఎం నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర, నవంబర్ 23: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలోని మధురానగర్ గ్రామ బీజేవైఎం నాయకులు, హిమ్మత్‌నగర్ హమాలీ సంఘం సభ్యులు, పలువురు యువకులు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, ఆత్మ చైర్మన్ తూం మల్లారెడ్డి, సర్పంచులు వేముల లావణ్య-అంజి, మాల చంద్రయ్య, మడ్లపెల్లి గంగాధర్, నాయకులు వాసాల గంగాధరర్, తూము తిరుపతి, ద్యావ సంజీవ్, గంగాధర వేణు, గంగాధర శ్రీకాంత్, గంగాధర మోహన్, పెరుక మహేశ్, తూము కరుణాకర్, వినయ్, ప్రణయ్, చంద్రమోహన్, రవి పాల్గొన్నారు.

## ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేలా భద్రతా ఏర్పాట్లు

చొప్పదండి (రామడుగు), నవంబర్ 23: ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేలా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్ రావు పేర్కొన్నారు. రామడుగు, గోపాల్‌రావుపేట గ్రామాల్లో గురువారం చేపట్టిన ఫ్లాగ్ మార్చ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, సుమారు 80 మంది పోలీసులతో మండల కేంద్రం, గోపాల్‌రావుపేటలో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ విపిన్ సింగ్, అభయ్ సింగ్, సీఐ గోపతి రవీందర్, ఎస్ఐలు ఉపేంద్రాచారి, తోట తిరుపతి, అభిలాష్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.